ఎవరికి వారే సొంతం చేసుకోవాలని ప్రయత్నించిన ఆ అపూర్వ విగ్రహం ఎవరికి దక్కింది?

## గంటి రమాదేవి కథ

# నజనజ

గదిలోపలికి వెళ్ళి తలుపులు మూశేడు కోటేశ్వరరావు. నిలువెత్తు ఇనుప బీరువా తెరిచాడు. రహస్య అరలో చెయిపెట్టి, ఏనుగు దంతం పెట్టె బయటకు తీశాడు. పెట్టె మూతతీసి, దానిలో విశ్రాంతిగా పడుకున్న విగ్రహాన్ని తీసి జాగ్రత్తగా టేబులు మీద పెట్టాడు.

అది 'నజనజ' విగ్రహం

దాదాపు పదకొండు అంగుళాల పొడవుంది.

నగ్నంగా వున్న స్త్రీ విగ్రహం.

బంగారం. బండరాళ్ళమీద పోతపోసినట్టుగా దొరికే కాలంలో, ఆ ప్రదేశంలో ఆనాటి మనుషులు ఈ 'నజవజ' విగ్రహాన్ని తయారుచేశారు. అమెరికాకు పశ్చిమంగా వుందా ప్రదేశం. ఆఫ్రికాలో నదీ జలాలు మేటవేసినప్పుడు బయటపడే తళతళ మెరిసే రాళ్ళు ఈ విగ్రహానికి తాపడం చేశారు. కళ్ళు, కిరీటం, వజ్రాలతో అలంకరింపబడి చీకటి ఖండం చీకటి గుహల్లో కూడా 'జిగేల్' మనిపించే 'నజనజ' విగ్రహం.

వందల ఏళ్ళనాటి పాత విగ్రహం.

కోటేశ్వరరావు ఆశగా ఆ విగ్రహాన్ని చూశాడు.

"నకిలీ విగ్రహమే ఇంత అద్భుతంగా వుంది. అసలు 'నజనజ' చూడడానికి రెండు కళ్ళు చాలవు. అది దగ్గరుంటే కోట్లాది కోటేశ్వరులలో నాకో ప్రత్యేకత వుంటుంది" అనుకున్నాడు.



ఆ విగ్రహాన్ని దంతపు పెట్టెలో పెట్టేసి, యధాతధంగా ఇనుప బీరువాలో బంధించి, కుర్చీలో కూర్చున్నాడు.

ఆలోచనలో పడ్డాడు.

అసలు విగ్రహం 'జగన్' గాడి దగ్గర కొచ్చింది.

వాడి దగ్గరకెలా వచ్చిందో?

బ్యాంకు దోపిడీలు, వగల దుకాణం

చోరీలు చేసే జగన్, ఏ దుకాణంలో, ఎవరి దగ్గర అది సంపాదించా డో! జగన్‌గాడికి 'నజనజ' విగ్రహం అసలు విలువ తెలియదు. బంగారానికి, వజ్రాలకు విలువ కట్టిస్తే చా లన్నాడు. అయినా అది లక్షలో మాటే.

జగన్ దొంగిలించిన సొత్తు రహస్యంగా అమ్మి కమీషన్ తీసుకునే తనకు, తన ఆస్తివంతా అమ్మినా 'నజనజ' విగ్రహం కొనడం సాధ్యం కాదు...

ఆ విగ్రహం కావాలి?

అది దగ్గరుంటే తన పేరు కోటేశ్వరావు అన్నది సార్థకత చెందుతుంది?

జగన్ గాడినెలా లొంగదీసుకోవడం?

మెరుపులా ఆలోచన వచ్చింది కోటేశ్వరరావుకు.

మందస్మితను ఈ పనికి ఉపయోగించుకోవాలి!

మొగలిరేకులా కత్తిలాపుండే మందస్మిత జగన్‌ను వలలోవేసుకుని 'నజనజ'ను సాధిస్తుంది!

కోటేశ్వరరావు మందస్మిత ఇంటికి నడిచాడు.

పెద్ద'లొకాలిటీ'లో రెండతస్తుల భవనం మందస్మితది. అందం, ఆకర్షణా ప్రతీ మూడో స్త్రీలోను కనిపిస్తాయి. కొట్టొచ్చేటట్టుండే అందగత్తెలు ప్రతీ వం దమందిలో ఒకరైనా దొరుకుతారు. అదీ ఆంధ్రదేశం ప్రత్యేకత! కాని పిళ్ళెవరికీ ఆ ఆకర్షణను, అందర్నీ ఎలా ఉపయోగించుకోవాలో తెలీదు! కొంతమంది తాము అంత విలువైన ఆస్తిపాస్తుల యజమానులన్న విషయం కూడా తెలీదు. ఏదో దొరికనవాణ్ణి కట్టుకుని, ఏదో సాధించామని సంబరపడిపోతూ, పిల్లర్ని కని, వాడిపోయి, ముసలివాళ్ళయిపోతారు.

మందస్మిత తన అందాన్ని బాగా 'ఎక్స్ప్లాయిడ్' చేసి, రెండు మూడు భవం తులుగా మార్చింది.

కోటేశ్వరరావును చూడగానే, తళుక్కుమనే పళ్ళు కనపడేలా నవ్వి అంది.

"ఈసారి ఏ ఋష్యశృంగుడి పని పట్టాలి" కోటేశ్వరరావు చుట్టూ చూసి అన్నాడు.

"స్మితా! ఇక్కడ కాదు. లోపల!..."

మందస్మిత నవ్వి అంది — "ఏమిటి కథ! ఆ ఋష్యశృంగుడు మీరేనా ఏమిటి?"

లోపలకు వెళ్ళిన తరువాత తలుపులుమూసి అన్నాడు కోటేశ్వరరావు.

"జగన్ అని నాకు తెలిసిన మనిషా కడున్నాడు. వాడి దగ్గర ఓ డొల్ల విగ్రహం ఓటుంది. వాడ్ని నీ దగ్గరకు పంపుతాను. నీ అందం మత్తులో పడేసి అదెక్కడుందో తెలుసుకుని నాకు చెపితే వెయ్యి రూపాయలిస్తాను."

మందస్మిత చిరు దరహాసంచేసి అంది.

"ఆ డొల్ల విగ్రహం ఎంతుంటుంది?"

"ఎంతో కొంత! నా పనిచేస్తే నీకు వెయ్యి ఇస్తానన్నాగా!" విసుగ్గా అన్నాడు కోటేశ్వరరావు.

"తర్వాత ఆ జగన్‌గాడు నా ప్రాణం తీస్తే..." భయంగా అంది మందస్మిత.

వికటంగా నవ్వి అన్నాడు. కోటేశ్వరరావు, "వాడు నీ జోలికిరాడు. ఆ సంగతి నాకొదిలెయ్యి..."

* * *

ఓ అరగంట తర్వాత!

జగన్ మందస్మిత ఇంటికి వచ్చాడు. మందస్మితకు అతనెవరో తెలియదు. కోటేశ్వరరావు పంపే మనిషి రాత్రికిగాని రాడు.

"మీకేం కావాలి?" అనడిగింది కస్టమర్స్‌కు చూపే మర్యాదతో.

"మీ సహాయం" మర్యాదగా అన్నాడు జగన్.

"చెప్పండి..." మందస్మిత ఆశ్చర్యపోతూ అంది.

"మీ ఇంటికి పెద్ద వ్యాపారస్తులు, ధనవంతులు, పారిశ్రామిక వేత్తలు వస్తూ వుంటారు. నా దగ్గరొక అపూరపమైన విగ్రహం ఉంది. దాని ధర అంచనా నాకు తెలియదు. కాని లక్షల్లో ఉంటుందని నా అనుమానం. మీకున్న పలుకుబడితో దాన్ని అమ్మిపెట్టండి. ధరలో పదిశాతం మీకిస్తాను... పదిలక్షలొస్తే ఓ లక్ష మీది..."

"ఏదీ ఆ విగ్రహం..."

జగన్ ఆ విగ్రహం షర్టులోపల్నించి తీసి చూపించాడు. కళ్ళు జిగేల్మన్నాయి మందస్మితకు. "ఇదేనన్న మాట కోటేశ్వరరావు అడిగిన విగ్రహం? దీనికి ఒక ముష్టి వెయ్యి ఇస్తానన్నాడు. దొంగ అయినా జగనే నయం!"

"నాకిచ్చి వెళ్ళండి... సరకు చూపించందే ఎవరుకొంటారు!..."

జగన్ ఆ విగ్రహం మందస్మితకిచ్చి వెళ్ళిపోయాడు.

మందస్మిత ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయింది. కొన్ని లక్షల విగ్రహం తన

## ప్రమాదం



రైలు కదలబోతూ వుంది. ఒక లావుపాటి వనిత ఒక కాలు కంపార్టుమెంటులో ఒక కాలు క్రింద పెట్టి తంటాలు పడుతూ వుంది. అటు కంపార్టుమెంటులో నుంచి వచ్చిన టిటిఇ రామనాథం ఆవిడ అవస్థ చూడలేక, చేయిపట్టుకుని లోపలికి లాగేశాడు.

"నేనుగనక మిమ్మల్ని లోపలికి లాగకుంటే పెద్ద ప్రమాదం జరిగేది" అన్నాడు కాలరెగరేస్తూ టిటిఇ రామనాథం.

"ఇప్పుడు అదే జరిగింది" అంది ఆవిడ నెత్తినోరు బాదుకుంటూ కామాక్షమ్మ.

"అంటే"

"నేను ప్రయాణికురాలని కాదయ్యా బాబు సెండాఫ్ ఇవ్వడానికి వచ్చాను, మా వారు క్రింద నేను రైల్లో వుండిపోయాం. తీరా దిగుతుంటే చెయ్యిపట్టుకుని లాగేశావు" అంది కామాక్షమ్మ టిటిఇని తినేశాలా చూస్తూ.

కె. సురేఖ (హైదరాబాద్)

స్వంతమైంది. దీన్ని అమ్ముకుంటే ఆ లక్షలన్నీ తనకే! మరి జగన్‌నేమి చేయడం? కోటేశ్వరరావుతో చెబితే? ఏం చేస్తాడు జగన్‌ని?

తన ఒక్కదానివల్ల ఈ పని జరగదు. ఎవరిసాయమైనా తీసుకోవాలి! నమ్మకంగా తన మాట వినే మనిషి కావాలి? ఆ మనిషి సమర్థుడై వుండాలి? అలాటివాడు ఎవరున్నారు?

చటుక్కున గుర్తుకొచ్చింది... బేబీ... తన సీనియర్. ఈ వృత్తిలో బాగా ఆరితేరింది. మార్కెట్ డౌనవుతూ వుంటే ముందే జాగ్రత్తపడి ఎవరినో పెళ్ళాడింది.

బేబీకి ఫోనుచేసి పిలిపించింది.

అరగంట తర్వాత బేబీ వచ్చింది. బేబీ తెల్లగా, లావుగా వుంటుంది. ముప్ఫయిదాటి ఆపైన ఒకటో రెండో ఏళ్ళుండవచ్చు.

మందస్మిత 'నజనజ' విగ్రహం సంగతి చెప్పి అది అమ్మిపెడితే తనకొచ్చే కమీషన్‌లో సగంఇస్తానని చెప్పింది.

"బేబీ! ఈ విగ్రహం లక్షలు ఖరీదు చేస్తుందట. దాని స్వంతదారుడు తెలిస్తే, చంపేస్తాడు" అంది మళ్ళీ.

"అంటే మొత్తం అంతా నువ్వే కొట్టేద్దామనే కదా! బావుంది. అంటే నాకిచ్చేది కమీషన్లో సగం కాదన్నమాట.' దానిధరలో సగం అవునా."

"అబ్బబ్బ! ఏదో ఒకటి... సగం ఇస్తానన్నాగా!"

"నే వెళ్ళి మాట్లాడి, తిరిగి ఫోనుచేస్తా 'నజనజ'ని తీసుకుని వచ్చేయ్.

బేబీ వెళ్ళిపోయింది.

కొంతసేపటికి మందస్మితకు ఫోను వచ్చింది.

'నజనజ' తీసుకుని బయలుదేరింది. బేబీ ఇచ్చిన అడ్రసు చూసుకుంటూ ఓ పెద్ద భవంతి ముందు ఆగింది.

అక్కడ కోటేశ్వరరావు నవ్వుతూ కనపడ్డాడు.

మందస్మిత ఆశ్చర్యంగా బేబీని చూస్తూ అడిగింది.

"మరీ అంత బిగిసిపోకు. ఈయనే మా వారు" బేబీ కోటేశ్వరరావును పరిచయం చేస్తూ అంది.

మందస్మితలో ఎన్నో ప్రశ్నలు.

బేబీ, కోటేశ్వరరావు కలిసి నాటకం ఆడటం లేదుకదా! భర్త ముందువచ్చి 'నజనజ' విగ్రహం కావాలని అడగడం! భార్య అది అమ్మిపెడతానని, ఆ భర్త దగ్గరకే తీసుకురావడం!

ఓ ప్రక్క ఆలోచిస్తూనే, 'నజనజ' విగ్రహంతీసి కోటేశ్వరరావుకు అందించింది మందస్మిత.

ఆమె ప్రశ్నలు కుమ్మరి పురుగుల్లా ఆమె మెదడును కొరుకుతూనే వున్నాయి.

కోటేశ్వరరావు ఇనుప బీరువా తెరిచాడు. రహస్య అరలోంచి నకిలీ 'నజనజ' విగ్రహం తీసి బల్లమీద వుంచాడు. గది తలుపులు మూయడం మొదటిసారిగా మర్చిపోయాడు కోటేశ్వరరావు.

బేబీ ముందు, ఆ వెనకాలే మందస్మిత ఆ గదిలో ప్రవేశించారు.

కోటేశ్వరరావు రెండు 'నజనజ'

విగ్రహాలని పరీక్షిస్తున్నాడు. అతని కనుబొమ్మలు ముడిపడ్డాయి. మరోమారు పరీక్షించాడు. కోపంతో కళ్ళు ఎర్రబడ్డాయి. ''మోసం'' గట్టిగా అరిచాడు. తలతిప్పి వెనకాల నిలబడ్డ, బేబీని, మందస్మితమ అసహనంగా చూసి ఆగిపోయాడు.

గుమ్మంలో జగన్!

''కోటీ! ఆ అరుపు మరోసారి అరువ్! చాలా బాగా అరుస్తావే...'' వెటకారంగా అన్నాడు జగన్!

కళ్ళుమూసి తెరిచే లోపల కోటేశ్వరరావు రెండూ 'నజనజ' విగ్రహాలని చిన్న దంతపుపెట్టెలో పెట్టి ఓ వెర్రినవ్వు నవ్వి అన్నాడు ''నువ్వా?''

అప్పుడే మరో విచిత్రం జరిగింది.

బేబీ ఓ దూకులో ఆ దంతపు పెట్టెని అందుకుని జగన్‌కిచ్చి అంది ''ఈ క్షణం కోసమే కదా నువ్వు ఎదురుచూస్తున్నది!''


కోటేశ్వరరావు నెత్తిన పిడుగుపడ్డ వాడిలా నిలువు గుడ్లేసి చూసాడు. జగన్ అన్నాడు.

''కోటీ! నీ దగ్గరున్నది అసలు 'నజనజ' అని తెలియక అసలువిగ్రహం కోసం ఆరాట పడ్డావ్! నీ దగ్గరున్నది నకిలీ విగ్రహం అని నమ్మించడానికి చాలా కష్టపడ్డావనుకో! అది నాకు కావాలని 'బేబీ' నడిగాను— బేబీ నాకెలా తెలుసా అని ఆశ్చర్యపోతున్నావ్? మందస్మిత నీకెలా తెలుసో అలాగే! బేబీ, నేను పథకం వేసాం. దాని ప్రకారం అసలు 'నజనజ' నా దగ్గరున్నట్టు నమ్మించాం. నువ్వేదో ఎత్తువేస్తావని ముందే బేబీ చెప్పింది... నీ భార్యగదా! అంతా అనుకున్నట్టు జరిగింది. అసలు, నకిలీ 'నజనజ' విగ్రహాలు రెండూ నా దగ్గరేవున్నాయి.''

కోటేశ్వరరావు ముఖంలో భావాలు చిత్రంగా మారాయి.

''జగన్! ఆ దంతపు పెట్టెలో వున్నవి రెండూ నకిలీవే. అసలు 'నజనజ'' విగ్రహం నిన్నరాత్రే చేరవలసిన చోటుకు చేరింది... ఆ రెండు నకిలీలతోపాటు, దీన్ని కూడా తీసుకుపో'' అన్నాడు బేబీని చూపిస్తూ.

గాలి తీసేసిన బొమ్మల్లా నిలబడ్డారు జగన్, బేబీలు.



## నిలబడే నిద్ర

ఎవరయినా ఎంతసేపు నిలబడి ఉండగలరంటారు? ఇలాటి పోటీ పెడ్తే ఖచ్చితంగా ఏనుగు గెలుస్తుందని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఎందుకంటే

ఏనుగు దాదాపు తన జీవిత కాలమంతా నిలబడే ఉంటుంది. అంటే... ఏనుగు నిలబడే నిద్ర కూడా పోతుందన్న మాట! ఏనుగు జీవితకాలం దాదాపు 50 సంవత్సరాలు! ఇలా అర్ధశతాబ్దంపాటు నిలబడే మరే ప్రాణీ...ఈ భూగోళం మీద లేదనే విషయం యదార్థం! హాట్స్ ఆఫ్ టూ యూ ఎలిఫెంట్‌గారూ!

—జూపిటర్.

మందస్మిత కంగారుగా అంది "మరి నా కమీషన్ మాట ఏమిటి?... కోటేశ్వరరావు గారూ! మీరన్న ఆ వెయ్యి అయినా ఇవ్వండి..."

"కంగారు పడకు స్మితా! ఆ బేబీ వాడితోపోతూ వుందిగా... ఇవాళ మంచి ఆ స్థానం నీకిస్తున్నాను" అంటూ గుమ్మందాటాడు.

ఏం మాట్లాడాలో తెలీకుండా చూస్తున్న ఆ ముగ్గురికీ తెలియదు...

"కోటేశ్వరరావు ఆ గది తలుపులు మూయబోతున్నాడని! ఇక అవి ఇప్పట్లో తెరుచుకోవని."

క్లిక్‌మన్న శబ్దం... ఆ తర్వాత గదిలో చీకటి...

జగన్ చేతిలో దంతపు పెట్టెలో విగ్రహాలలో ఒకటే నకిలీది. రెండోది అసలుది.

ఆ విషయం కోటేశ్వరరావుకు ఇప్పుడే తెలిసింది.

ఆ ముగ్గురూ, మూడురోజుల్లో వస్తారు. అప్పుడు ఆ విగ్రహం తీసుకోవచ్చు.

బేబీ... ఎంతో పతివ్రతలా నటిస్తూ ఎంత నాటకమాడింది? ఆ జగన్‌గాడితో కలిసి అసలు 'నజనజ' దోచుకోవాలని చూసింది.

మళ్ళీ మరో ఆలోచన వచ్చింది. మందస్మితకు దీనిలో ఏ పాత్రలేదు. మందస్మిత అండగా వుంటే ముందు ముందు తనకే మంచిది. లాభం కూడా! స్మిత మంచి పెట్టుబడి. తలుపుతెరిచి స్మితను విడిపిస్తే!

తలుపు తెరవగానే జగన్ మీదపడి చంపితే? గాయపరిచి అసలు విగ్రహాలతో పారిపోతే?

మరో ఐడియా వచ్చింది కోటేశ్వరరావుకు.

ఇంకో నాలుగయిదు గంటలు అలాగేవుండనిస్తే అందరికీ ఆకలీ, దాహం పట్టుకుంటాయి. మత్తు కలిపిన ఆహారంఇస్తే అది తిని స్పృహ కోల్పోతారు. అప్పుడూ స్మితనొక్కదాన్ని విడిపించాలి!

చీకటిపడ్డ తర్వాత నెమ్మదిగా తలుపు తెరిచాడు కోటేశ్వరరావు.

నీరసంగా పడివున్నారు ముగ్గురూ. కోటేశ్వరరావు ఇచ్చిన మత్తుమందు కలిపిన ఆహారం తిన్నారు. జగన్ భోజనంపూర్తిచేసి అన్నాడు నిద్రలోకి జారుకుంటూ.

"నిన్ను మోసంచెయ్యాలని నేనే మోసపోయాను. నాకీ విగ్రహంమీద ఆశపోయింది. నేనుదోపిడీలు చేసి ఎంతో సంపాదించాను. అదంతా తీసుకో! నన్నొదిలెయ్యి... మా స్థావరానికెళ్ళి నా మనిషితో నేను 'నజనజ' ఇమ్మన్నానని చెప్పు. విలువైన వస్తువులన్నీ మూటకట్టి ఇస్తాడు. అవి నువ్వుతీసుకో! నన్ను విడుదలచెయ్యి. ఇందులో మోసం ఏంలేదు...."

కోటేశ్వరరావు ఆలోచించాడు.

జగన్ డబ్బుకూడా తీసుకుంటే తప్పేముంది?

గది తలుపులుమూసి జగన్ చెప్పిన చోటికెళ్లాడు. 'నజనజ' కావాలని అడిగాడు.

ఓ మూట ఇచ్చాడు జగన్ తాలూకు మనిషి. ఆ మూట విప్పి చూడబోయి ఆగిపోయాడు.

జగన్ దీంట్లో ఏ బాంబో పెట్టలేదుకదా?

ఉహూ... ఇది తెరవకూడదు.

వాడి ద్వారానే తెరిపించాలి! స్ట్రాంగ్ రూం తలుపులు తెరిచాడు కోటేశ్వరరావు. మందస్మిత కోపంగా అడిగింది.

''కోటేశ్వరరావు డబ్బిస్తానని చెప్పి ఈ చీకట్లో బంధించి చంపుతున్నావ్?''

కోటేశ్వరరావు ఆమె మాటలువినలేదు. జగన్ ముందు మూటపడేసి ''అది తెరువ్'' అన్నాడు. జగన్ ఆత్రంగా ఆ మూట అందుకున్నాడు. తెరిచాడు.

క్షణంలో జగన్‌చేతిలో కత్తి ప్రత్యక్షమైంది.

బిత్తరపోయాడు కోటేశ్వరరావు.

''మనిషి ఎలా మోసపోతాడు కోటీ?... ఆ ప్రశ్నకు జవాబు ఇప్పుడు తెలిసింది! ఎక్కువ దురాశకు లోనైతే మనిషి మోసపోతాడు. నీకు నా డబ్బు కూడా కావాలన్న కున్నావ్? నీ అత్యాశే నిన్నుమోసం చేసింది. మరినన్ను నా ఆశే ప్రాణం తీయబోయింది...'' జగన్ అన్నాడు.

మాట పూర్తికాకుండానే చటుక్కున లేచాడు. బీరువా తలుపులు తెరిచాడు. దంతపు పెట్టె దాన్లో 'నజనజ' విగ్రహాలు, బీరువాలో విలువైన వస్తువులుకోటేశ్వరరావు ఇచ్చిన సంచిలో కుక్కాడు.

గుమ్మంలో నుంచి బయటకు దూకి అన్నాడు.

''నజనజ'' అంటే అర్థం తెలుసా కోటీ?... నాగుపాము. అది నాలాటి పాములాడి దగ్గరుండాలి... నీలాటి పిరికి వాడి దగ్గర కాదు...''

మెరుపులా మాయమైన జగన్‌ని, కోటేశ్వరరావు, బేబీ, మందస్మిత నోరు తెరిచి చూసారు.

✱

